ప్రజాశక్తి

శనివారం 26 అక్టోబర్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

కొలిక్కిరాని విచారణ

- మిర్చి యార్డులో అక్రమాలపై కొనసాగుతున్న విచారణ
- పర్సన్ ఇన్‌ఛార్జి, కార్యదర్శి ఆకస్మిక బదిలీ
- నూతన పర్సన్ ఇన్‌ఛార్జిగా జెసి భార్గవ తేజ
- యార్డు కార్యదర్శిగా ఆంజనేయులు నియామకం



ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డులో జరిగిన అక్రమాలపై విజిలెన్సు అధికారులు చేపట్టిన విచారణ రెండు నెలలుగా కొనసాగుతోంది. ఈ విచారణలో కీలక వ్యక్తులపై విజిలెన్సు అధికారులు త్వరలో కేసులు నమోదు చేయనున్నారు. వీరిలో యార్డు కార్యదర్శి ఐ.వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి పాత్రపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మిర్చి యార్డు చైర్మన్లుగా పనిచేసిన చంద్రగిరి ఏసురత్నం, సుధాకర్‌రెడ్డి, నిమ్మకాయల రాజనారాయణ హయాంలో జరిగిన అక్రమాలపై విచారణ కొలిక్కిరాలేదు. ప్రధానంగా యార్డులో లైసెన్సుల రెన్యువల్, కొత్త లైసెన్సుల జారీలో నిబంధనలకు విరుద్ధంగా అప్పటి పాలక మండళ్లు వ్యవహరించాయని టిడిపి నాయకులు మన్నవ సుబ్బారావు, ఎఎస్ రామకృష్ణ రాష్ట్ర విజిలెన్సు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విజిలెన్సు జిల్లా అధికారి డి.సూర్య శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో విచారణ జరుగుతోంది. యార్డులో ట్రేడ్ లైసెన్సులు, హమాలీల లైసెన్సుల్లో పెద్ద ఎత్తున నిధులు వసూలు చేశారని ఆరోపణలు వచ్చాయి. ఒక్కో లైసెన్సుకు రూ.3 నుంచి 5 లక్షల వరకు వసూలు చేశారని తెలిసింది. ప్రధానంగా చంద్రగిరి ఏసురత్నం పదవీ నుంచి తప్పుకున్న తరువాత ఇన్‌ఛార్జి చైర్మన్‌గా పనిచేసిన సుధాకర్‌రెడ్డి హయాంలో ఎక్కువగా అక్రమాలు జరిగాయని అప్పట్లోనే ఆరోపణలు వచ్చాయి. ఈ అంశంలో ఆధారాలతో ఫిర్యాదులు చేసినా విచారణ మందగమనంగా సాగడంపై టిడిపి నాయకులు ఆగ్రహంతో ఉన్నారు. అంతేగాక వైసిపికి అనుకూలంగా ఉన్న అధికారులు కీలక స్థానంలో కొనసాగడం వల్ల విచారణ వేగవంతం కావడం లేదని వారు ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. దీంతో ప్రభుత్వం వెంటనే కీలక అధికారులను మార్చింది. గత ఐదేళ్ల కాలంలో జరిగిన అక్రమాల్లో ప్రధానంగా యార్డు కార్యదర్శి కీలక పాత్ర పోషించారన్న విమర్శలు రావడంతో ఎట్టకేలకు ఆయనను బదిలీ చేశారు. ఏడాదికి రూ.6 వేల కోట్ల టర్నోవర్ కలిగిన యార్డుపై ప్రభుత్వ పర్యవేక్షణ నామమాత్రంగా ఉంది.

జెసికి కీలక బాధ్యతలు!

గుంటూరు మిర్చి యార్డు పర్సన్ ఇన్‌ఛార్జిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ తేజను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు ▶ 2లో



ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు బలవంతంగా కారు ఎక్కిస్తున్న పోలీసులు

హాల్ టిక్కెట్లు ఇవ్వని యాజమాన్యం

అడిగేందుకు వెళ్లిన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల విశ్వభారతి ఫార్మసీ కళాశాలలో యాజమాన్యం, పరీక్షలు రాసేందుకు విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వడం లేదని తెలిసి శుక్రవారం అక్కడికి వెళ్లిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులను పోలీసులు బలవంతంగా లాక్కెళ్లి వాహనంలో ఎక్కించుకుని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. పరీక్ష తేదీ దగ్గర పడుతున్నా పలువురు విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. ఈ సమస్యపై యాజమాన్యంతో సంప్రదించేందుకు ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి పవన్ కుమార్, ఫిరంగిపురం, మేడికొండూరు మండలాల కన్వీనర్ హృదయరాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు దేవసహాయం, ఉదయ్ కుమార్, అశోక్ కుమార్ కాలేజీకి చేరుకున్నారు. అయితే వీరిని పోలీసులు నిలువరించారు. స్టేషన్‌కు తరలించారు. గంటన్నరపాటు స్టేషన్‌లో ఉంచి విడుదల చేశారు. పోలీసుల చర్యను విద్యార్థులు ఖండిస్తున్నారు.

సోలార్ ప్యానెళ్లకు రూ.78 వేల సబ్సిడీ

20 ఏళ్లపాటు బిల్లుల చెల్లించే పనిలేకుండా విద్యుత్ - 2 లో



ఉప్పొంగిన యువజనోత్సాహం

నేడు ముగియనున్న ఉత్సవాలు



సాగర్ 12 గేట్ల ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో శుక్రవారం 12 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 96,324 క్యూసెక్కుల నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. ఎగువ శ్రీశైలం జలాశయం నుండి 1,17,203 క్యూసెక్కులు వస్తోంది. సాగర్ 22 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తుండగా సాయంత్రానికి నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో 10 గేట్లను మూసివేసి 12 గేట్ల ద్వారా నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 590 అడుగులు కాగా ప్రస్తుతం 589.30 వద్ద నీరు నిల్వవుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ ▶ 2లో



ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి ఉధృతి



ముగిసిన కాశ్మీరీ యువ సమ్మేళనం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

దేశంలో యువత పాత్ర కీలకమని గుంటూరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో ఆరురోజులపాటు జరిగిన కాశ్మీర్ యూత్ ఎక్సేంజ్ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అభివృద్ధి కార్యకలాపాలు, నైపుణ్య అభివృద్ధి, విద్య, ఉపాధి కలిగించే అవకాశాలపై దృష్టి సారించి దేశంలోని వివిధ ప్రాంతాల్లో సాంకేతిక, పారిశ్రామిక పురోగతికి కాశ్మీర్ యువతకు పరిచయం చేయడానికి ఈ కార్యక్రమం సహాయపడుతుందని అన్నారు. అనంతరం వీసీ కె.గంగాధరరావు, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ ▶ 2లో

రూ.73.72 లక్షల విదేశీ సిగరెట్లు బూడిద

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

స్మగ్లింగ్ కేసుల్లో పట్టుబడిన రూ.73.71 లక్షల విదేశీ సిగరెట్లను ధ్వంసం చేసినట్లు ఎ.పి కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి శుక్రవారం తెలిపారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలంలోని జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌లో సిగరెట్లను శుక్రవారం కాల్చేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ తమ అధికారులు పట్టుకున్న విదేశీ సిగరెట్లను స్వచ్ఛత హి సేవ ▶ 2లో



మంత్రి మాటలు బాధపెట్టాయి

డయేరియా కారణంగానే నా కొడుకు చనిపోయాడు

ప్రజాశక్తి - దాచేపల్లి

తన కుమారుడు వెంకటేశ్వర్లు డయేరియాతోనే చనిపోయాడని మృతుని తండ్రి కృష్ణంరాజు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను పరామర్శించేందుకు వచ్చిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడే క్రమంలో వెంకటేశ్వర్లు అనే యువకుడు డయేరియాతో చనిపోలేదని ప్రాథమిక విచారణలో తేలిందని చెప్పడంపై కృష్ణంరాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. తన కొడుకు వెంకటేశ్వర్లు చాలా చురుగ్గా ఉంటూ మాచర్ల కాలేజీకి రోజూ వెళ్లి వచ్చేవాడని, తెల్లవారుజామున కడుపునొప్పి వాంతులు విరోచనాలు మొదలవగా వెంటనే దగ్గరలోని ప్రైవేటు వైద్యశాలకు ▶ 2లో







చికిత్స పొందుతున్న బాధితులు

వైసిపి పాపాలు వెంటాడుతున్నాయి

వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి - దాచేపల్లి

ప్రతిపక్ష నాయకుడిగా జగన్ విఫలమయ్యారని, ఆయన పార్టీ నుండి ఒక్కొక్కరు వెళ్ళిపోతూ ఉంటే డైవర్షన్ పాలిటిక్స్‌కి పాల్పడుతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. డయేరియా బాధితులను పరామర్శించేందుకు దాచేపల్లికి శుక్రవారం వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వైద్య ఆరోగ్యశాఖలో జీరో వేకెన్సీ ఉందని ప్రగల్భాలు పలికారని, ఆడిట్ చేస్తుండగా వాస్తవాలన్నీ బయటకు వస్తున్నాయని అన్నారు. వైయస్ జగన్ సొంత నియోజకవర్గం పులివెందల మెడికల్ కాలేజీలోనే గత ప్రభుత్వం హయాంలో 48 శాతం సిబ్బంది కొరత ఉందన్నారు. గత ప్రభుత్వం వైద్య శాఖలో చేసిన పాపాలే నేటికీ శాపాలుగా మారాయని విమర్శించారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరైనా చనిపోతే శవ రాజకీయం చేసేందుకు గత పాలకులు ఎదురుచూస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణబాబు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యం వల్లే డయేరియా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వ వైఫల్యం నేపథ్యంలోనే పల్నాడు దాచేపల్లి, విజయనగరం జిల్లా లలో డయేరియా ప్రభలిందని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నరసరావుపేట నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 5 నెలల కాలంలో పల్నాడు జిల్లాలో డయేరియా బారిన పడి ఏడుగురు మృతి చెందడం బాధాకరమన్నారు. వైసిపి హయాంలో పల్నాడు జిల్లాలో అన్ని మున్సిపాలిటీ కృష్ణ జలాలను శుద్ధి చేసి సరఫరా చేశామన్నారు. అమృత్ సర్ పథకం కింద రూ.300 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చామని ఆ పథకాన్ని కూటమి ప్రభుత్వం అటకెక్కించిందన్నారు.

వర్సిటీని సందర్శించిన ఎన్ఐఆర్ఎఫ్ కమిటీ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎన్ఐఆర్ఎఫ్ ఎక్స్‌పర్ట్ కమిటీ పర్యటన శుక్రవారం ప్రారంభమైంది. ఈ కమిటీలో న్యూఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ హానరరీ డైరెక్టర్ ప్రొఫెసర్ జుబేదా అన్సారి, హైదరాబాదులోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ పూర్వ సీనియర్ నాక్ అడ్వైజర్ డాక్టర్ రమా కొండపల్లి, కోయంబత్తూర్‌లోని అమృత విశ్వ విద్యాపీఠం ఐక్యూఎసి విభాగాధిపతి డాక్టర్. ప్రశాంత్ ఆర్. నాయర్ ఉన్నారు. యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్, అకడమిక్ డీన్లు, అధికారులతో బృందం సమావేశమైంది. అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్, ఇన్నోవేషన్ అండ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ సెల్, సోలార్ సిస్టం, బ్యాటరీ వెహికల్, సేంద్రియ వ్యవసాయం, బొటానికల్ గార్డెన్, కమ్యూనిటీ రేడియో, యూనివర్సిటీ ముద్రిస్తున్న జర్నల్స్, ఇప్పటివరకు యూనివర్సిటీ సాధించిన అంతర్జాతీయ, జాతీయ, ర్యాంకులు, గేట్ , ఐఎఎస్, యూజీసీ నెట్ కోర్సులకు ఉచితంగా అందిస్తున్న శిక్షణ వివరాలను వర్సిటీ అధికారులు వివరించారు. వీసీ కె.గంగాధరరావు మాట్లాడుతూ వర్సిటీ మరింత పురోగతి సాధించేందుకు ఎన్ ఐ ఆర్ ఎఫ్ 20వ ర్యాంకు నుంచి పదవ ర్యాంకు పొందేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి సూచనలు కోరారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ జాతీయస్థాయిలో పేటెంట్ హక్కులు పొందేందుకు అధ్యాపకులు చేస్తున్న కృషి, జాతీయ సంస్థలు అందిస్తున్న వివిధ ప్రాజెక్టులను అధ్యాపకులు అందిపుచ్చుకోవాలని సూచించారు. అధ్యాపకుల పరిశోధనల బలోపేతానికి ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ఇటువంటి ప్రాజెక్టులు చేపట్టినట్లయితే వర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములుగా నిలుస్తారని అన్నారు.



అధికారుల హామీ.. దీక్షల విరమణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మున్సిపాలిటీ ఇంజినీరింగ్ విభాగంలో ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు 2 నెలల వేతనం ఇవ్వకపోవడంతోపాటు వారిని తొలగించిన నేపథ్యంలో 23 రోజుల నుండి చేపట్టిన నిరసనకు ఎట్టకేలకు శుక్రవారం ప్రజాప్రతినిధులు అధికారులు దిగొచ్చారు. శుక్రవారం సాయంత్రం మున్సిపల్ ఇంజనీర్ బి.కనకారావు, డి.ఇ ఎండి.రఫీ, టిడిపి నాయకులు వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్, కొవ్వూరి బాబు ఉద్యోగులకు, కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. సోమవారం నుండి విధులకు హాజరు కావాలని, పెండింగ్‌లో ఉన్న 2 నెలల వేతనాలు త్వరితగతిన చెల్లించేందుకు కృషి చేస్తామని హామీనిచ్చారు. దీంతో కార్మికుల ఆందోళన ముగిసింది. ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, యూనియన్ ఇంజినీరింగ్ విభాగం పట్టణ అధ్యక్షులు షేక్ చిన్న అల్లాబక్షు, ఉద్యోగులు బి.నాగమల్లేశ్వరి, ఎస్.రమాదేవి, షేక్ మహబూబ్ సుభాని, షేక్ మహబూబ్ బాషా, షేక్ సైదా, పి.రమణ, ఎ.పద్మ పాల్గొన్నారు.



సోలార్ ప్యానెళ్లకు రూ.78 వేల సబ్సిడీ

20 ఏళ్లపాటు బిల్లుల చెల్లించే పనిలేకుండా విద్యుత్

ప్రజాశక్తి - దాచేపల్లి



విద్యుత్ అధికారుల అవగాహన సదస్సులో పాల్గొన్న శాఖ అధికారులు

సౌర శక్తితోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక నారాయణపురంలోని సిపిఐ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించగా గుంటూరు, పల్నాడు జిల్లాల నోడల్ అధికారి నూతలపాటి సింగరయ్య ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ పీఎం సోలార్ ఘర్‌పై వివరించారు. సోలార్ విధానాన్ని వినియోగదారులకు అర్థమయ్యే రీతిలో సిబ్బంది వివరించాలన్నారు. 3 కిలో వాట్ల సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకునే వారికి ప్రభుత్వం నుండి రూ.78 వేల సబ్సిడీతోపాటు బ్యాంకులు కూడా రుణాలిస్తాయని చెప్పారు. 25 ఏళ్లపాటు ఇవి పని చేస్తాయని, సబ్సిడీ పోగా మిగిలిన మొత్తాన్ని విద్యుత్ బిల్లులు విధానంలో బ్యాంకులో ఐదేళ్లలో తీర్చుకోచ్చని తెలిపారు. 20 ఏళ్లపాటు విద్యుత్ బిల్లు కట్టకుండా ఉపయోగించుకోవచ్చని చెప్పారు. సుమారుగా ఒక్కొక్కరికి రూ.ఐదు లక్షల అదా అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎఇలు భగవాన్ నాయక్, నాగేశ్వరరావు, సోలార్ ప్యానల్స్ సరఫరాదార్లు, జేఈలు, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెషీన్లు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



డీసీఎం శ్రీరామ్ నూతన ఉత్పాదనలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - వినుకొండ : నూతన సాంకేతిక పరిశోధనతో డీసీఎం శ్రీరామ్ కంపెనీ రూపొందించిన కీటక నాశిని ఉత్పాదనలు ఆవిష్కరించినట్లు కంపెనీ మేనేజర్ ఆదిత్య విక్రం తెలిపారు. పట్టణంలోని డిస్ట్రిబ్యూటర్ శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడర్స్ ఆధ్వర్యంలో మార్కాపురం రోడ్డులోని శ్రీరామ కన్వర్షన్ హాల్లో శుక్రవారం డీలర్స్ సమావేశం నిర్వహించారు. ఆదిత్య విక్రం మాట్లాడుతూ డీసీఎం శ్రీరామ్ కంపెనీ నూతనంగా తీసుకొచ్చిన ఉత్పాదనలు కీటకి నాశిని, పంట పెరుగుదలకు అద్భుతంగా పనిచేస్తాయన్నారు. డీసీఎం శ్రీరామ్ క్రోన్ పురుగుమందు వరి పైరును ఆశించే ఆకు చుట్టు పురుగు, కాండము తొలుచు నివారణకు అద్భుతమైన మందు అని చెప్పారు. మిరప పంటను ఆశించే తామర పురుగు నల్ల నల్లి (బ్లాక్ త్రిప్స్)ను 'శ్రీరామ్ ట్రెక్స్ టర్' నివారిస్తుందన్నారు. జింకు లోప నివారణకు, పంట పెరుగుదలకు శ్రీరామ్ ప్రోటోబజ్ ప్లస్ మంచి ఉత్పాదికమని తెలిపారు. డీసీఎం శ్రీరామ్ కంపెనీ నూతన ఉత్పాదకాలను రైతులు ఉపయోగించి పంటలను రక్షించుకొని మంచి దిగుబడి పొందాలని ఆకాంక్షించారు. సమావేశంలో కంపెనీ ఏపీ హెడ్ వెంకటేశ్వర్లు, సదాశివరావు, డీలర్లు పాల్గొన్నారు.

సాగర్ 12 గేట్ల ద్వారా నీటి విడుదల

(మొదటి పేజీ తరువాయి)

సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 309.9534 టీఎంసీల నిల్వ ఉంది. ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,435 క్యూసెక్కులు, కుడికాల్వకు 10,120 క్యూసెక్కుల, ఎడమ కాల్వ ద్వారా 6173 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400 క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 400 క్యూసెక్కులు మొత్తంగా 1,44,830 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

నాగార్జునసాగర్, పులిచింతల నుండి నీరు విడుదల చేయటంతో శుక్రవారం ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువ నుండి 2.24 లక్షల క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరుతోందని ప్రకాశం బ్యారేజీ ఏఈ దినేష్ తెలిపారు. 8,622 క్యూసెక్కులను బ్యారేజీ దిగువకు సముద్రంలోకి విడుదల చేశారు. కృష్ణ పశ్చిమ డెల్టా, తూర్పు డెల్టా, ఏలూరు, బందరు, రైవిస్ కాల్వలకు 15,658 క్యూసెక్కులను విడుదల చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు.

కొలిక్కిరాని విచారణ

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసింది. ప్రస్తుతం పాలక మండలి లేకపోవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వైసిపి ప్రభుత్వ హయాంలో గుంటూరు మిర్చి యార్డు చైర్మన్‌గా నిమ్మకాయల రాజనారాయణను కూటమి ప్రభుత్వం తప్పించింది. పర్సన్ ఇన్‌ఛార్జిగా ఇప్పటి వరకు జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు ఉన్నారు. శ్రీనివాసరావు స్థానంలో పర్సన్ ఇన్‌ఛార్జిగా జాయింట్ కలెక్టర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో విచారణ వేగవంతం జరుగుతుందని భావిస్తున్నారు. యార్డు కార్యదర్శిగా ఉన్న ఐ. వెంకటేశ్వరరెడ్డిని బదిలీ చేశారు. ఆయనకు పోస్టింగ్ ఇవ్వకుండా డైరెక్టర్ వద్ద రిపోర్టు చేయాలని ఆదేశించారు. గుంటూరు మిర్చి యార్డు కార్యదర్శిగా రాజమండ్రి మార్కెట్ యార్డు కార్యదర్శి ఆంజనేయులును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ముగిసిన కాశ్మీరీ యువ సమ్మేళనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రసాద్ దాస్ మాట్లాడారు. నాలుగేళ్లుగా కాశ్మీర్ యువకులలో జాతీయ ఐక్యత, సమగ్రతను పెంపొందించే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కాశ్మీరీ యువతకు ఇక్కడ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లతో సహా, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి యువ సమ్మేళనంలో తెలియజేసే అవకాశం దొరికిందన్నారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి కిరణ్మయి దేవిరెడ్డి, ఇతర అధికారులు, ఆపల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

రూ.73.72 లక్షల విదేశీ సిగరెట్లు బూడిద

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో భాగంగా జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ వారి సహకారంతో ధ్వంసం చేశామన్నారు. అన్ని అనుమతులతో, పర్యావరణానికి హాని కలగకుండా కార్యక్రమాన్ని పూర్తి చేశామన్నారు. ధ్వంసం చేసిన వాటిలో పారిస్, డరమ్ బ్లాక్ వంటి వివిధ చౌకబారు బ్రాండ్ సిగరెట్లు ఉన్నాయన్నారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే నాసిరకంతో కూడుకున్న ఇటువంటి సిగరెట్లు అక్రమ రవాణాపై చర్యలు చేపడతామన్నారు. పన్ను చెల్లించని ఎన్నో బ్రాండ్ల విదేశీ సిగరెట్లు పలు అక్రమ మార్గాల్లో దేశంలోకి చొరబడుతున్నాయని, వీటిని విక్రయించినా, సరఫరా చేసినా భారీ పెనాల్టీ విధించటంతో పాటు, జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిఆర్ఐ, డిసి సాహస సూర్య, కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ కాకరాల ప్రశాంత్ కుమార్, ఎసి అబ్దుల్ అజీమ్, కస్టమ్స్ సూపరింటెండెంట్లు కిషోర్, వివేక్, వేణుగోపాల్, నందిపాటి శ్రీనివాస్ చౌదరి పాల్గొన్నారు.

మంత్రి మాటలు బాధపెట్టాయి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లామని చెప్పారు. అయినా తగ్గకపోవడంతో డాక్టర్ సూచన మేరకు పిడుగురాళ్ల తీసుకెళ్తుండగా ఎక్కువసార్లు విరోచనాలై మార్గం మధ్యలోనే చనిపోయాడని చెప్పారు. కాలనీలో సుమారుగా 20 మంది పైగానే డయేరియా బారిన పడ్డారని, మంత్రి వ్యాఖ్యలు బాధనిపించాయని చెప్పారు.

ఇదిలా ఉండగా స్థానిక అంజనాపురం కాలనీలో మూడ్రోజులుగా డయేరియా బాధితులు నమోదవుతూనే ఉన్నారు. శుక్రవారం తెల్లవారుజాము నుండి కాలనీలోని ఐదుగురికి వాంతులు విరోచనాలు కావడంతో దాచేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. బండారు వెంకటలక్ష్మి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బత్తుల పార్వతమ్మ, తిరుపతి గోపి, బండారు చిరంజీవి, మహంకాళి మల్లేశ్వరికి వైద్యం అందిస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. తాజా పరిస్థితులతో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తమైంది. తాగునీటిని సరఫరా చేస్తున్న ప్రతి ట్యాంకర్‌లోని నీటి నమూనాలను తీసి పరీక్షించాకే సరఫరాకు అనుమతిస్తున్నారు. ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు.





నైపుణ్య శిక్షణ, ఉపాధిపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

పిఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకోని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని, యువతలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించి వారు స్వయం ఉపాధి రంగాలలో మెరుగైన అవకాశాలు పొందేలా శిక్షణ అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్ర అధికారులకు సూచించారు. శుక్రవారం కలక్టరేట్‌లో స్కిల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, స్కిల్ శిక్షణ అందించే సంస్థల అధికారులతో ఉపాధి అవకాశాలు అందించే అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పియం విశ్వకర్మ పథకం దరఖాస్తుల వివరాలు అందచేయాలని బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకర్ల సమావేశంలో కూడా విశ్వకర్మ పథకం గురించి వివరించడం జరిగిందని, అయినా రుణం ఇవ్వటానికి ష్యూరిటీలు అడుగుతున్నారని, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఈ విషయంలో శ్రద్ద చూపాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ మాట్లాడుతూ జిపియుఎల్‌బి క్రింద 63,689 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో స్టేజ్ -1లో 52,286, స్టేజ్-2లో 4,928, స్టేజ్-3లో 3,885 దరఖాస్తులకు సిఫార్సు చేయటం జరిగిందన్నారు. మండల స్థాయిలో పియంవికే పథకం క్రింద 29,200 దరఖాస్తులు అందాయని , వీటిలో స్టేజ్ -1 క్రింద 28,195 రికమెండ్, నాన్ రికమెండ్ క్రింద 289 దరఖాస్తులు, పెండింగ్ దరఖాస్తులు 716 వున్నాయన్నారు. సచివాయలంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు శిక్షణకు ఎంపికైన వారికి ఫోన్‌చేసి మాట్లాడినా వస్తున్నామంటున్నారే కానీ శిక్షణకు రావడం లేదని ట్రైనింగ్ అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ట్రైనింగ్ కేంద్రాలకు బ్యాంకర్లు వచ్చి లక్ష రూపాయలు లోన్ అందించడానికి షూరిటీ అడుగుతున్నారని తెలిపారు. గుంటూరు జిల్లాలో విశ్వకర్మ పథకం వెనుకబడి ఉందని, లబ్దిదారులకు ట్రైనింగ్ సెంటర్లలో ట్రైనింగ్ సరిగా అందట్లేదని, అలాగే ఉచితంగా అందించాల్సిన దరఖాస్తులను రూ.150 నుండి రూ.300లు వరకూ తీసుకుంటున్నారని కలెక్టర్‌కు తెలియజేశారు. ట్రైనింగ్ పొందే వారికి స్టైఫెండ్ ఇవ్వడం లేదని, గతంలో ట్రైనింగ్ తీసుకున్న వారు మాకే స్టైఫెండ్ అండలేదని, లోన్ రాలేదని కొత్తగా ట్రైనింగ్‌కు వచ్చే వారికి చెపుతున్నారని, అందువలన కొత్త వారు శిక్షణకు రావడం లేదని జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా విశ్వకర్మ పథకం కమిటీ సభ్యులు టి.రామక్రిష్ణ, కుమార్ గౌడ్‌చక్ర , జీయంసీ డిప్యూటీ కమిషనర్ డి. శ్రీనివాస్ , ఎల్ డి ఎం మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విచారణ నిమిత్తం సిఐడి అదుపులో చైతన్య

జిల్లా జైలు నుంచి తరలింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి కార్యాలయంపై దాడి కేసులో అరెస్టు అయి రిమాండ్‌లో ఉన్న వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్యను విచారణ నిమిత్తం గుంటూరు సిఐడి అధికారులు కోర్టు అనుమతితో శుక్రవారం తమ అదుపులోకి తీసుకున్నారు. జిల్లా జైలులో ఉన్న ఆయన్ను నగరంపాలెంలోని ప్రాంతీయ సిఐడి కార్యాలయంకు తరలించారు. ఈ కేసులో పానుగంటి చైతన్య ఏ-1గా ఉన్నారు. టిడిపి కార్యాలయంపై దాడి ఘటనలో పానుగంటి చైతన్య కీలక పాత్ర పోషించారని టిడిపి నాయకులు చెబుతున్నారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉన్న పానుగంటి చైతన్య తన అనుచరులతో కలిసి వెళ్లి టిడిపి కార్యాలయంలో విధ్వంసం సృష్టించినట్టు వీడియోలతో సహా ఆధారాలతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనేపథ్యంలో ఎన్నికలు ఫలితాలు వచ్చి కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని తెలియగానే చైతన్య అజ్ఞాతంలోకి వెళ్లారు. దాదాపు నాలుగు నెలల పాటు ఆయన అజ్ఞాతంలో ఉండి ఇటీవల నేరుగా కోర్టుకు వచ్చి లొంగిపోయారు. ఇతన్ని పట్టుకోవడంలో పోలీసుల వైఫల్యంపై కూడా విమర్శలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఇతన్ని విచారణకు సిఐడి అధికారులు కోర్టు అనుమతి కోరారు. కోర్టు ఉత్తర్వుల మేరకు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. మూడు రోజుల పాటు చైతన్యను విచారించనున్నారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచుతాం : ఆలపాటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

పట్టభద్రులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తామని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. గుంటూరు టిజేపియస్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం పట్టభద్రుల ఓటు నమోదు అవగాహన కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఉమ్మడి కృష్ణా -గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏటా లక్షలాది మంది డిగ్రీలు చేతపట్టుకుని బయటకు వస్తున్నారని వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పట్టభద్రులంతా ఓటర్లుగా చేరాలన్నారు. మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా ఉండాలని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. ఓటు ఒక ఆయుధమని వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పుతో గొప్ప విజన్ ఉన్న నాయకున్ని ఎన్నుకున్నారని తెలిపారు.గత వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలు కుప్పకూలిపోయాయని ఆరోపించారు.ధ్వంసమై రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు పునర్నిర్మానం చేస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్ర,స్థానిక కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్,కసుకుర్తి హనుమంతరావు, కళాశాల ప్రిన్సిపాల్ అనిత,కటకం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువు ప్రకారం పూర్తయ్యేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, రోడ్ల గుంతలకు మరమ్మతులు చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసరావు ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ రత్నపురి కాలనీ, మల్లికార్జునపేట, శారదాకాలనీ శివారు, బొంగరాలబీడు గ్యాస్ దహనవాటిక, సంజీవయ్యనగర్, రత్నగిరినగర్ పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణలను, గోరంట్లలో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించారు. ఏఈలను అడిగి ఆయా ప్రాంతాల్లో పనుల వివరాలు తెలుసుకున్న కమిషనర్, పనులు ప్రారంభించని కాంట్రాక్టర్ల వివరాలు ఇవ్వాలన్నారు. మల్లికార్జునపేటలో నివాసాల మధ్య గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ ఉండడం గమనించి, సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. రత్నపురి కాలనీలో అవుట్‌ఫాల్ డ్రైన్ వ్యర్థాలతో ఉండడం చూసి వెంటనే సిల్ట్ కార్మికుల ద్వారా తొలగించాలన్నారు. బొంగరాలబీడు మహా ప్రస్థానంలో 14వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన గ్యాస్ దహనవాటికను పరిశీలించి, వినియోగంలోకి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఏఈని ఆదేశించారు. పెద్ద పలకలూరు రోడ్డులోని రత్నగిరి నగర్‌లో గత వారం రోజుల నుండి తాగునీటి సరఫరా జరగట్లేదని ఈ సందర్భంగా స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. మోటార్ల సమస్యతో తాగునీటి సరఫరా నిలిచిందని తెలిపిన అధికారులపై అసహనం వ్యక్తం చేసి, మోటార్లు శుక్రవారం సాయంత్రానికి మరమ్మతు చేసి సరఫరా ఇవ్వాలన్నారు. అప్పటి వరకు ట్యాంకర్లు ద్వారా సరఫరా చేయాలన్నారు. ట్యాంకర్ల డ్రైవర్లు డబ్బులు అడుగుతున్నారని స్థానికులు తెలపగా అటువంటి వారిపై క్రిమినల్ కేసులు ఫైల్ చేయాలని డిఈఈని ఆదేశించారు. పర్యటనలో డిప్యూటీ మేయర్ వి.బాలవజ్రబాబు, ఈఈ కోటేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్ఓ రామారావు తదితరులు పాల్గొన్నారు.

సిఎం ఇంటి సమీపంలో కొండచిలువ

ప్రజాశక్తి-తాడేపల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంటి సమీపంలో శుక్రవారం భారీ కొండ శిలువ ప్రత్యక్షమైంది. అప్రమత్తమైన ముఖ్యమంత్రి సెక్యూరిటీ సిబ్బంది కొండ శిలువను బంధించటానికి ప్రయత్నించారు. అయితే అప్పటికే అది చచ్చిపోయి ఉంది. రెండు రోజుల క్రితం ఉండవల్లిలో కొండ శిలువను చంపి ఇక్కడ పడేసి ఉంటారని భావిస్తున్నారు. ఎవరు ఆకతాయి ఈ పని చేసి ఉంటారని చెప్పుకుంటున్నారు.

రోడ్డు ప్రమాదంలో టైలర్ మృతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రం రొంపిచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో గల అద్దంకి నార్కెట్ పల్లి జాతీయ రహదారి మార్గంలో శుక్రవారం వాటిల్లిన రోడ్డు ప్రమాదంలో మునమాక గ్రామానికి చెందిన టైలర్ పలుకూరు శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతి చెందాడు. వ్యక్తిగత పనులపై మండల కేంద్రం రొంపిచర్ల వచ్చి పనులు ముగించుకుని తిరిగి మునమాక వెళుతున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుండి ఒంగోలు వైపు వేగంగా వెళుతున్న కారు ఢీ కొనడంతో తీవ్ర గాయాలపాలైన శ్రీనివాసరావు ఘటనా స్థలం లోనే మృతి చెందారు. రొంపిచర్ల ఎస్.ఐ అశోక్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు.

పొలం దస్తావేజులు పోయినవి

దాచేపల్లి నగర పంచాయతీ కాపురస్తులైన అంబటి ఆంజనేయులు తండ్రి రామారావు కు చెందిన పొలము దస్తావేజులు పోయినవి. దస్తావేజు నంబర్ః94/2004. దొరికిన వారు తిరిగి ఇవ్వగలరని మనవి.
సెల్ నెంబర్.9490554538.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

గుంటూరు జిల్లా, వట్టి చెరుకూరు మండలం, వట్టి చెరుకూరు గ్రామం కు చెందిన ఆచంట రమేష్ s/o సాంబయ్య అను నా తాలూకూ తుళ్లూరు సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా అబ్బరాజుపాలెం గ్రామ తాలుకా (రాయపూడి ప్లాట్) సర్వే నెంబర్ 67 లో గల వాణిజ్య ప్లాటు 5 - 68- 315- 3142- 33- k1 450 గజాలు ఏపి సీఆర్డీఏ కు సంబంధించిన దస్తావేజు నెంబర్ 2368 /2017 (తుళ్లూరు SRO) గా రిజిష్టర్ కాబడిన దస్తావేజును తీసుకొని తుళ్లూరు బస్టాండు నుంచి మండల రెవెన్యూ కార్యాలయానికి వెళుతుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది.దొరికిన వారు 8985509932 ఫోన్ నెంబర్‌కు తెలియజేయ మనవి.

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE : TENALI
O.S. No. 16/2024

Between :
Kommaddi Chinna siddaiah
@ Shaik Pedda sidda saheb and others
... Plaintiff / వాది
Shaik KhasimBi .... Defendent / ప్రతివాదులు
1) Shaik KhasimBi S/o Late Pedda sidda saheb, R/o Door No. 5-515 Darsi Town & Mandal, Prakasam District.
2) Shaik Dasthagri S/o Late Pedda sidda saheb, Cultivation R/o Door No. 5-515 Darsi Village & Mandal, Prakasam District.
3) Shaik Hassan Vali S/o Late Peddasidda saheb, Cultivation R/o Door No. 5-515 Darsi Village & Mandal, Prakasam District.
4) Shaik Noorjahan W/o Lalsaheb R/o Buttayipet, Machilipatnam, Krishna dist.
5) APCPDCl Rebbil Assistant Engineer, Tenali.

<u>పేపరు ప్రకటన</u>

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదులు 1, 4 మీద డిక్లరేషన్ కోసం దావా వేసియున్నారు. ఓ.యస్. 16/24 కోర్టువారు 1 టు 5 ప్రతివాదులకు ఎన్నిసార్లు సమన్లు పంపిన తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున మీ పేపరులో ద్వారా సమను పంపుచున్నాము. కావున ది. 8-11-2024 తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక అడ్వకేటుగారి ద్వారా గానీ కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనియెడల పరోక్షంగా తీర్మానించుదురని తెలియ జేయడమైనది.
వాయిదాతేదీ : 8-11-2024
తెనాలి. **ఇట్లు**
ది.8-11-2024 **కె.గీతామాధవి,**
వాది తరపు అడ్వకేటు, తెనాలి.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.పి. 17/2023

బిట్వీన్ :
Pasupuleti Jaya Kumar .... పిటీషనర్
ఎదిరి
Rakesh Textiles LLP and others.
..... రెస్పాండెంట్స్

To,
R4 : HERITAGE FASHION, D.35/6-6, AR-1 Kharikua Jangambari, Varanasi.
R5 : BANARAS SAREE NIKETAN, CK 58/51, Ash Bhiro Chowk, Varanasi.
R7 : MAA LAKSHMI SAREES, CK 13/11 V.D. Market (Satti Chautra) Chowk, Varanasi.
R8 : ANJUSHREE, 65, Sir Hariram Goenka Street, Ground Floor, Bangur Arcade, Kolkata.
R9 : RACHIT SAREES (P) LTD., 70, Burtolla Street, 3rd Floor, Kolkata-70000.
R10 : BANKTESH UDYOG LTD., Inspiring the Fashion Banktesh Tower, 30, Burtolla Street, Kolkata.
R11 : RUKMINI SILK KENDRA, Wholesale Dealers in : Pune Art Silk, Printed Sarees, No.19, Masti Market, 67/1, C.T. Street, Bangalore.
R12 : MANASA FASHIONS Wholesale Dealers in : All types of Exclusive Fancy Sarees, #17, Manasa House, Basvanna Lane, K.R. Settypet, J.M. Road, Cross, Bangaluru.
R13 : SREE RUDRAMMA FABRICS Sree B.Suri Arcade, # 5/1, Ground & 1st Floor, Siddanna Galli, Nar Jumma Masjid, Bengaluru.
R14 : KALAKRUTI SAREES Shop No.1, Ganigara D Lane, Siddana Lane Cross, Bangalore.
R15 : RAMA JYOTHI PAVADAS D.No.11-722, Thogata Veedhi, Dharmavaram, Ananthapuram District.
R16 : M.VIJAYA KUMAR # 11-818, Thogata Street, Dharmavaram, Ananthapuram Dist.
R17 : PAVAN SILKS # 11-38, Peta Kuruba Street, Dharmavaram, Ananthapuram District.

పై నెంబరులో పిటీషనర్ మీపై సదరు కోర్టులో ఇన్‌సాల్వెంట్ పిటీషన్ దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 1-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 1-11-2024
శ్రీ ఎం.పి. భీమేశ్వర్,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ నెం. 9133331157

PUBLIC NOTICE

Dissolution of Partnership

Notice is hereby given that the partnership firm "Sri Harsha Masala", located at D.No.2-9, near High School,Ankireddypalem village, Guntur-522 005 has been dissolved with effect from 1.8.2024.

The Partnership was dissolved by the mutual decision of two out of the three partners, as follows:

1. Smt. Maddina Anusha (Managing Partner),
2. Sri Tulasi Viswanath (Partner)

The remaining sole partner Smt. K. Johnsi, has been duly notified of the dissolution, and the partnership firm will no longer exist as on the dissolution date. The dissolution was made in accordance with the terms of the partnership at will.

Any business transactions conducted after the dissolution are undertaken solely by the respective individuals and not on behalf of the dissolved firm.

Date: **25.10.2024.**

(Maddina Anusha)
Managing Partner
(Tulasi Viswanath)
Partner
Sri Harsha Masala

నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్ట్, నరసరావుపేట
I.A No. 206/2023 in O.S No. 353/2022

1) పూదోట నిర్మల మేరీ .... పిటీషనరు / వాది
ఎదిరి
1) పూదోట అన్నామేరీ & వగైరాలు
..... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

To
(R12) రాటకొండ్ల నాగలక్ష్మి, భర్త శ్రీనివాసరావు, నివాసము, డోర్ నెం. 7-159/200, N.G.O కాలనీ, నరసరావుపేట, పల్నాడు జిల్లా,

పై నెంబర్ I.A No. 206/2023 లో, మీకు నోటీసులు పంపగా, మీరు తీసుకోనందున, మీకు నోటీసు నిమిత్తమై, శ్రీ కోర్ట్‌వారు పేపర్ ప్రకటన ద్వారా నోటిసులు పంపుటకు ఆర్డర్ వేసియున్నారు. ది. 15-11-2024వ తేదికి వాయిదా అయివున్నది. కావున ది.15-11-2024 వ తేదిన ఉదయం గం 10.30 ని॥లకు శ్రీ కోర్ట్ వారి యెదుట, స్వయముగా గాని లేదా వకీలు ద్వారాగాని హాజరు అయ్యి, మీకు ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు చట్టప్రకారము తీర్మానించ బడునని, ఇందుమూలముగా మీకు తెలియ జేయడమయినది.

వాయిదా తేది : 15-11-2024
శ్రీ డి. వి. డి. నాగేశ్వరరావు,
పిటీషనరు తరపు న్యాయవాది,
నరసరావుపేట, సెల్ నెం. 9849122871.

నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్ట్, నరసరావుపేట
I.A No. 207/2023 in O.S No. 353/2022

1) పూదోట నిర్మల మేరీ .... పిటీషనరు / వాది
ఎదిరి
1) పూదోట అన్నామేరీ & వగైరాలు
..... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

To
(R12) రాటకొండ్ల నాగలక్ష్మి, భర్త శ్రీనివాసరావు, నివాసము, డోర్ నెం. 7-159/200, N.G.O కాలనీ, నరసరావుపేట, పల్నాడు జిల్లా,

పై నెంబర్ I.A No. 207/2023 లో, మీకు నోటీసులు పంపగా, మీరు తీసుకోనందున, మీకు నోటీసు నిమిత్తమై, శ్రీ కోర్ట్‌వారు పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపుటకు ఆర్డర్ వేసియున్నారు. ది. 15-11-2024 వ తేదికి వాయిదా అయివున్నది. కావున ది. 15-11-2024 వ తేదిన ఉదయం గం 10.30 ని॥లకు శ్రీ కోర్ట్ వారి యెదుట, స్వయముగా గాని లేదా వకీలు ద్వారాగాని హాజరు అయ్యి, మీకు ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలసియున్నది. లేనియెడల మీ పరోక్షమందు చట్టప్రకారము తీర్మానించబడునని, ఇందుమూలముగా మీకు తెలియజేయడమయినది.

వాయిదా తేది : 15-11-2024
శ్రీ డి. వి. డి. నాగేశ్వరరావు,
పిటీషనరు తరపు న్యాయవాది,
నరసరావుపేట, సెల్ నెం. 9849122871.

మహారాజశ్రీ నందిగామ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టులో
M .C .No . 15/2023

1. పందిరాల భూలక్ష్మి
2. పందిరాల తేజశ్రీ
(2వ పిటీషనర్ మైనరు అయినందున గార్డియన్ తల్లి 1వ పిటీషనర్) .... పిటీషనర్స్
మరియు
పందిరాల నాగరాజు ... రెస్పాండెంటు

రెస్పాండెంటు:
పందిరాల నాగరాజు, S/o : సుబ్బారాయుడు
నివాసం: D.No. 19-14-166, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, మొదటి లైన్, సంగడిగుంట, గుంటూరు జిల్లా.

పై నెంబరు మనోవర్తి పిటీషన్ లో పిటీషనర్స్ పైన తెలిపిన రెస్పాండెంటుపై పైన తెలిపిన కోర్టు వారి నందు M C No. 15/2023 గా మనోవర్తి కోరుచూ పిటీషన్ ను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనులో రెస్పాండెంటు ది.29-10-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ముందు స్వయముగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు
పింగళి లక్ష్మి నరసింహా రావు B.Com., B.L.
డి. అరుణ్ కుమార్ M.A., LL.B
న్యాయవాదులు, నందిగామ
నందిగామ **ఎన్‌టిఆర్ జిల్లా-521185**
తేదీ: 25-10-2024 **ఫోన్ నెం.9989465050**

అక్షయపాత్ర ఫౌండేషన్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి : ఎఫ్ఎఫ్ఐ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలకు, వసతి గృహాలకు అక్షయ పాత్ర ద్వారా ఆహారం సరఫరా చేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పల్నాడు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కన్వీనర్ కోట సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 747 గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహాల్లో 1.82 లక్షల మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారన్నారు. వీరందరికి నాణ్యమైన భోజనం సరఫరా చేయడంలో అనేక సందర్భాల్లో ఇబ్బందులు జరగడాన్ని సాకుగా చూపి అక్షయపాత్ర ద్వారా భోజనం సరఫరా చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు గిరిజన, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టడమే అవుతుందన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో మెనూ అమలు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని, సరిపడా సిబ్బందిని నియమించి పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా మెస్‌ఛార్జీలు పెంచాలని కోరారు. మెనూ చార్జీలు సకాలంలో విడుదల చేయడం ద్వారా పేద విద్యార్థులకు కొంత మేర న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వ వైఫల్యాలను కప్పిబుచ్చుకునేందుకు అక్షయ పాత్రకు ఇవ్వడం సరైన నిర్ణయం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



కార్మికుల భద్రతే ముఖ్యం

కెపిపి జనరల్ మేనేజర్ వెంకట రమణ

ప్రజాశక్తి- మాచర్ల

కార్మికుల భద్రతే తమకు ముఖ్యమని కెసిపి సీనియర్ జనరల్ మేనేజర్ వి.వెంకట రమణ అన్నారు. స్థానిక కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద నిర్వహిస్తున్న మైన్స్ భద్రతా వారోత్సవాల చివరిరోజు కార్యక్రమాల్లో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. కెసిపి సంస్థ ప్రారంభమైన దగ్గర నుండి కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. కార్మికుల రక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకుంటుందన్నారు. కార్మికులు భద్రతా పరికాలు ధరించాలని, పనిచేసే చోట అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాద రహిత పని ప్రదేశంగా కెసిపిని నపడటం గర్వంచదగ్గ విషయమన్నారు. పర్యావరణ పరిరక్షణకు కూడా కెసిపి సంస్థ అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. కార్యక్రమంలో ఐబిఎం టీం సభ్యులు ఏపిఎండిసి మైన్స్ మేనేజర్ పి.రాజేష్‌రెడ్డి, శ్రీజయజ్యోతి సిమెంట్స్ మేనేజర్ కె.మహేశ్వరరెడ్డి, ఎస్‌సిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎస్.నవీన్‌రెడ్డి పాల్గొని కెసిపి సంరక్షణ చర్యల పట్ల అభినందనలు తెలిపారు. కెసిపి హెచ్.ఒ.డీలు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి నేడు ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతినెలా 4వ శనివారం ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహణలో భాగంగా శనివారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆటుపోట్లను తట్టుకుని కమ్యూనిస్టుగా బొల్లు శంకరరావు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, ఇతర నాయకులు, ప్రజా సంఘాల నివాళి - నేడు సంతాపం సభ, అంత్యక్రియలు - హాజరు కానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఉన్నత చదువులు చదివి కమ్యూనిస్టు సిద్ధాంతానికి ఆకర్షితులై ఎన్ని ఆటుపోట్లు వచ్చినా తట్టుకుని చివరి వరకూ నిబద్ధతగా పని చేసిన వ్యక్తి బొల్లు శంకర్రావు (73) అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి అన్నారు. మండలంలోని బొప్పూడికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు శంకరరావు గురువారం రాత్రి గుండెపోటుతో మరణించగా ఆయన భౌతికకాయాన్ని రమాదేవితోపాటు సిపిఎం గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయ్‌కుమార్, ఇతర నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీల వారు సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ చిలకలూరిపేట పొగాకు రైతుల సమస్యలపై సాగిన ఉద్యమంలో శంకరరావు చాలా కీలకంగా పని చేశారని, ఆయన ఎంతో క్రమ శిక్షణ కలిగిన నాయకుడని, అనేక స్థాయిల్లో బాధ్యతలు నిర్వర్తించారని గుర్తు చేశారు. ఆయన మరణం ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమానికి లోటన్నారు. పాశం రామారావు, విజయ్‌కుమార్ మాట్లాడుతూ ధనికరైతు కుటుంబంలో పుట్టిన శంకర రావు నిరంతరం పేదల కోసం, రైతుల సమస్యల పరిష్కరం కోసం కృషి చేశారని అన్నారు. ప్రజాపోరాటాల్లో, ఉద్యమ నిర్మాణంలో నేర్పుగా పని చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి కొనసాగుతుందన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ యువజన సంఘాలు నాటకం, ఆటలు లాంటివి చేస్తూ యువజన సంఘాలతో పరిచయాలు పెంచుకొని కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చారని గుర్తు చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి సుదీర్ఘంగా పోరాడారన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకులు తాళ్లూరి బాబురావు మాట్లాడుతూ శంకరరావు ఎంతో నిబద్ధతతో ఉద్యమాల్లో పని చేశారని తన అనుభవాలు, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సిపిఎం పట్టణ కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కాళిదాసు మాట్లాడుతూ 1978 సంవత్సరం నుంచి యువజన సంఘంలో పనిచేస్తూ అనంతరం రైతుసంఘం డివిజన్ కార్యదర్శిగా పనిచేశారన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, ఎస్.ఆంజనేయులు నాయక్, గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.నళినీకాంత్, సీనియర్ నాయకులు పి.సుబ్బారావు, రైతు నాయకులు పి.నరసింహారావు, ప్రముఖ న్యాయవాదులు ఎం.ఉపేంద్ర, రావి వెంకటేశ్వరరావు, సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు డి.శివకుమారి, జి.మల్లేశ్వరి, ఎస్.బాబు, పి.భారతి, దుర్గాబాయి, ఫైరోజ్, ఎ.సుబ్బారావు, తులసయ్య, హరిబాబు, నాగేశ్వరరావు, జె.శంకరరావు, డి.రమేష్‌బాబు, రామారావు, ఎస్‌కె.గౌస్, ఆర్.సుబ్రహ్మణ్యం ఉన్నారు. ఇదిలా ఉండగా బొల్లు శంకరరావు భౌతికకాయాన్ని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబీకులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనవెంట మాజీ ఎంపిటిసి ఎ.మస్తాన్, షేక్ బుజ్జి, బి.రాం బాబు, బి.రాధా, హరి, భాస్కరరావు ఉన్నారు.



బొల్లు శంకరరావుకు నివాళులర్పిస్తున్న సిపిఎం గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయ్‌కుమార్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఇతర ప్రముఖులు

నేడు అంత్యక్రియలు

శంకరరావు అంత్యక్రియలు శనివారం ఉదయం నిర్వహిస్తామని కుటుంబీకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు సంతాప సభ ఉంటుందని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, నాయకులు గద్దె చలమయ్య హాజరవుతారని, అనంతరం అంతిమ యాత్ర ఉంటుందని చెప్పారు.

సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ సంతాపం

బొల్లు శంకరరావు మృతికి సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. శుక్రవారం పార్టీ జిల్లా నాయకులు బొప్పూడిలోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ శంకరరావు ఉమ్మడి గుంటూరు జిల్లా, చిలకలూరిపేట ప్రాంత పార్టీ కార్యదర్శిగా, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా, యువజన సంఘం నాయకునిగా పనిచేశారన్నారు. చిలకలూరిపేట ప్రాంతంలో అనేక రైతు ఉద్యమాల్లో పాల్గొన్నారని, ఆయన మృతి ప్రజాతంత్ర ఉద్యమానికి, తీరని లోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.నళినీకాంత్, నాయకులు కాకుమాను నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సిపిఎం సభ్యులు డేగల కుమార్ మృతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల





పట్టణానికి చెందిన సిపిఎం సభ్యుడు డేగల కుమార్ (56) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. భౌతికకాయాన్ని సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులతోపాటు ఎంసిపిఐ, పిడిఎం నాయకులు సందర్శించి నివాళులర్పించారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ సున్నం మిల్, రైస్‌మిల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ప్రజాశక్తి ఏజెన్సీ నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషించారని, తన భార్య అయిన శాంతమణి ప్రస్తుతం పిడుగురాళ్ల అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శిగా ఉన్నారని, ఆమె ఆ స్థాయిలో పనిచేయటానికి కుమార్ ప్రోత్సాహం ఎంతో ఉందని చెప్పారు. నివాళులర్పించిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వర్లు, ఎల్.లక్ష్మీప్రసాద్, ఏపీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.మల్లేశ్వరి ఉన్నారు.

బార్ అండ్ రెస్టారెంట్లపై టిడిపి, జనసేన ఫిర్యాదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో నిబంధనలు ఉల్లంఘించి నడుపుతున్న బార్ అండ్ రెస్టారెంట్ లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావుకు టిడిపి, జనసేన నాయకులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. టిడిపి నాయకులు కడియాల తాండవకృష్ణ మాట్లాడుతూ పట్టణంలోని శ్రీనివాస, ఆర్.కె, జీవన జ్యోతి, నవయుగ బార్ అండ్ రెస్టారెంట్ వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని, నివాస గృహాలకు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సమీపంలో ఉండడంతో ఆయా ప్రాంతాల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ, మున్సిపల్ స్థలాలను ఆక్రమించి భారీ షెడ్లు నిర్మించి నిబంధనలకు బార్ అండ్ రెస్టారెంట్లు నిర్వహిస్తున్నారని చెప్పారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రావిళ్ళ పెద నాగేశ్వరరావు పాల్గొన్నారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

అక్రమంగా తరలిస్తున్న జిలెటిన్ స్టిక్‌లు స్వాధీనం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పేలుడు పదార్థాలను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులను అరెస్టు చేశామని పిడుగురాళ్ల సిఐ వెంకటరావు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద వివరాలు వెల్లడించారు. పిల్లుట్ల రోడ్ జంక్షన్ వద్ద ఈనెల 18వ తేదీన తనిఖీలు చేపట్టగా హైదరాబాద్ నుండి దామచర్ల, పిడుగురాళ్లకు బిల్లులేమీ లేకుండా తరలిస్తున్న జిలిటన్ స్టిక్స్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. అదే రోజు ఇద్దర్ని అరెస్టు చేశామని శుక్రవారం నకరికల్లు మండలం నరసింగపాడులో మరో ఇద్దర్ని అరెస్టు చేశామని తెలిపారు. స్వాధీనం చేసుకున్న జిలిటన్ స్టిక్స్ విలువ రూ.50 వేలు ఉంటుందన్నారు. లైసెన్స్ మ్యాగజైన్ అడ్డం పెట్టుకొని అక్రమంగా జిలిటన్ స్టిక్స్ వ్యాపారం చేస్తున్న వెన్నా రాజశేఖర్‌రెడ్డి, ఆసిఫ్ అనే యువకులు నేరుగా క్వారీ వారికి ఈ జిల్టన్ సిక్స్‌ను అమ్ముతున్నారని, ఇలా అమ్మటం ప్రమాదకరమని చెప్పారు. ఆసిఫ్‌ను అరెస్టు చేయగా రాజశేఖర్‌రెడ్డి పరారీలో ఉన్నాడని, త్వరలోనే అతన్నీ అరెస్టు చేస్తామని అన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఉచిత ఇసుక అందజేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలు అయినా భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. ఇసుక అందుబాటులో లేకపోవడం వల్ల కార్మికులు పనులు దొరకక కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. భవన నిర్మాణ సంక్షేమబోర్డు పునరుద్ధరించాలని, చంద్రన్న బీమా అమలు చేస్తున్నానని చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని, రాజధాని నిర్మాణంలో స్థానిక కార్మికులకు అవకాశం కల్పించాలని కోరారు. నగర కార్యదర్శి షేక్ ఖాసింవలి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఇసుక క్వారీలు ఆపివేసి కార్మికులకు పనులు లేకుండా చేయడమే కాకుండా, సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న పథకాలను ఆపేస్తూ 12, 14 మెమో జారీ చేసినందు వల్ల లక్షలాది కార్మికులు ఇబ్బందులకు గురి అయ్యారని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంత వరకూ పట్టించుకోవట్లేదన్నారు. నగర తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి దీవెనరావు, సిఐటియు నగర తూర్పు ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం పశ్చిమ కమిటీ అధ్యక్షులు డి.కోటేశ్వరరావు, తూర్పు కమిటీ నాయకులు టి.శ్రీనివాసు, రంగా, శ్రీనివాసరావు, షేక్.బాషు, కె.పిచ్చయ్య, ఎస్.రాంబాబు, కార్మికులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తున్న భవన నిర్మాణ కార్మికులు, నాయకులు

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - మంగళగిరి

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరుగా నమోదు కావాలని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాణప్రదమైనదని అలాంటి ఓటు హక్కును పొందుటకై దరఖాస్తు చేసుకోవాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యు రాజశేఖర్ అన్నారు. మంగళగిరి ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం రాత్రి ప్రజాసంఘాల విస్తృత సమావేశంలో ఆయన ప్రసంగించారు. అర్హులైన ఓటర్లు మంగళగిరి ప్రజాసంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటు నమోదు కేంద్రాన్ని ఉపయోగించు కోవాలని, కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో ఉన్న పట్టభద్రులైన వారందరూ ఓటు నమోదు చేసుకోవాలని రాజశేఖర్ కోరారు. సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయుల హక్కుల కోసం శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు చేస్తున్న కృషిని వివరించారు. శాసనమండలిలో ప్రజా హక్కుల కోసం పోరాడే సభ్యులను ఎన్నుకోవాలని ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని వర్గాల ప్రజలు వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నారని వారి గొంతుక శాసనమండలిలో ప్రతిధ్వనించాలంటే పిడిఎఫ్ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా గెలిపించుకోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో మరల పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఈమని అప్పారావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ఏ శ్రీనివాసరావు, టి ఆంజనేయులు, ప్రజాసంఘాల నాయకులు వై కమలాకర్, ఎం బాలాజీ, పి బాలకష్ణ, ఎస్ రామరాజు, బి కోటేశ్వరి, ఎం భాగ్యరాజు, పి పూర్ణ, ఎస్ సుమ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాసంఘాల విస్తృత సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు యు రాజశేఖర్

28న డయల్ యువర్ కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి సోమవారం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధిదీపాలు, సచివాలయ సేవలు, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి 0863-2224202 నెంబర్‌కి కాల్‌చేసి నేరుగా కమిషనర్ దష్టికి తమ సమస్యను తెలియచేయవచ్చన్నారు. కావున నగర ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



కొనసాగుతున్న క్లాప్ డ్రైవర్ల దీక్షలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల రెండు నెలల వేతనాలు చెల్లించాలని సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ క్లాస్ ఆటో డ్రైవర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ మంగళగిరి కార్యాలయం ఎదుట ఆటో డ్రైవర్లు నిరవధిక సమ్మె శిబిరాన్ని ప్రారంభించి శుక్రవారం మాట్లాడారు. కార్పొరేషన్ అధికారులు వెంటనే కాంట్రాక్టర్‌తో మాట్లాడి వేతనాలు చెల్లించేలాగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. 12,500 వేతనానికి మాత్రమే చేస్తున్నప్పటికీ సక్రమంగా వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు. పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ లు మాట్లాడుతూ క్రాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వేతనాలు చెల్లిస్తేనే సమ్మె నిర్మిస్తారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు రవి, మనీ, నాని, సతీష్, శివ, యోహాన్, ఆర్ కృష్ణ సాయి తదితరులు పాల్గొన్నారు.



సహన కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి - పొన్నూరు

తెనాలికి చెందిన సహన మృతికి కారణమైన నవీన్ ను కఠినంగా శిక్షించాలని శుక్రవారం పొన్నూరులో సిఐటియు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పొన్నూరు సిఐటియు మండల కార్యదర్శి నిమ్మకూరి రమేష్ బాబు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెనాలి ఘటనపై ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదని ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రభుత్వం తరపున రూ.పది లక్షలు ఇచ్చి చేతులు దులుపుకోవడం మాత్రమే కాదని, ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సహన కుటుంబానికి న్యాయం జరగకపోతే సిఐటియు అంగన్వాడి , ఆశ ,తదితర సంఘాలు ఉద్యమిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రామ్ బ్రహ్మాచారి, మహిళలు పాల్గొన్నారు.

కళాకారులకు ఆదర్శం కలేకూరి ప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు

తెలుగు సమాజంలో దళిత ధిక్కార కవిగా, ప్రజపాటల రచయితగా, దళిత విప్లవ ఉద్యమకారుడిగా ఎదిగి కవులకు కళాకారులకు ఆదర్శంగా నిలిచిన గొప్ప కవి కలేకూరి ప్రసాదు అని భీమ్‌భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ అన్నారు. శుక్రవారం అరండల్‌పేటలోని భీమ్‌భారత్ కార్యాలయంలో కలేకూరి 53వ జయంతి సభ నిర్వహించారు. దొడ్డా రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ హిందూ మతోన్మాద, సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించిన ఉక్కుమనిషి కలేకూరి అన్నారు. తన కవితలు, పాటల ద్వారా ప్రజాస్వామ్యక ఉద్యమాలకు గొంతుకగా మారాడన్నారు.కారంచేడు దళిత ఉద్యమం నుండి లక్ష్మీపేట పోరాటం వరకూ అన్ని దళిత ఉద్యమాల్లో తన వంతుగా గొప్ప విప్లవ సాహిత్యం అందించాడని తెలిపారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సాదు మాల్యాద్రి, కొండపల్లి విల్సన్, నల్లపు నీలాంబరం, శిఖ సురేష్. పాటిబండ్ల కోటేశ్వరావు, తాటికొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



సిఎంను కలిసిన ఎమ్మెల్యే కన్నా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సత్తెనపల్లి శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం సిఎం చంద్రబాబును వెలగ పూడి సచి వాలయంలో కలిశారు. నియోజకవర్గంలోని పలువురు ముఖ్యనాయకులతో కలిసి ఆయన సిఎంను కలిసి పలు సమస్య లను వివ రించారు. సమస్యల పరిష్కారం కోసం సిఎం సానుకూలంగా స్పందించారు. కన్నా వెంట సీనియర్ నాయకులు నాగోతు శౌరయ్య, వై.రామస్వామి తదితరులు ఉన్నారు.

హాస్టల్స్‌లో కొనసాగుతున్న న్యాయసేవాధికార సంస్థ తనిఖీలు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం ద్వారా నిర్వహించ బడుతున్న డిఫరెంట్ హోమ్స్ తనిఖీలు జిల్లాలో కొనసాగుతున్నాయి. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి శుక్రవారం గుంటూరు చుట్టుగుంటలోని కళాభారతి రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ ది బ్లయిండ్‌ను, అంకిరెడ్డి పాలెంలోని సెయింట్ జోసెఫ్ ఫౌండేషన్ చిల్డ్రన్స్ హోమ్‌ను, పట్టాభిపురం లోని ఎస్.వి.ఎమ్.ఎమ్ షెల్టర్ హోమ్‌ను , హౌసింగ్ బోర్డు కాలనీ లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాసియ విద్యా లయాన్ని సందర్శించి పిల్లలందరితో మాట్లాడి వారికి భోజనం తాగిన మోతాదులో అందుతుందా లేదా, ఆహార నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యతను, ఆహార పరిశుభ్రతను హాస్టల్స్, హోమ్స్ పనితీరును ప్రాంగణం పరిశుభ్రతను పరిశీలించారు. అక్కడ ఉన్న పిల్లలకు సదు పాయాలు విద్య, వైద్యం, ఇతర సదుపాయాలు ఎలా అందుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఏమైనా సదుపాయ లోపాలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హెల్ప్‌లైన్ నెంబర్ 15100 ద్వారా కూడా మాదృష్టికి తీసుకు రావొచ్చన్నారు.



స్టోర్ రూంను పరిశీలిస్తున్న లీలావతి


ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సెలవుల్లో ప్రైవేటు స్కూళ్ల నిర్వహణ ఆపాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని ప్రైవేటు ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం, ఇతర సెలవు రోజులలో క్లాసులు నిర్వహించడాన్ని ఆపాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు వారు శుక్రవారం పెదనందిపాడు ఎంఈఓ 1 ముద్దన శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు పాఠశాలలలో సోమవారం నుండి శనివారం వరకు ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఏడున్నర గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నారని, అంతేకాకుండా ఆదివారం రోజులలో కూడా పదవ తరగతి వారికి తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. దీనివలన విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించడం ఆపాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కె భాగ్యరాజు, కార్యదర్శి గద్దె అభిలాష్, పి శ్యామ్, కె విజయ్ తదితరులు పాల్గొన్నారు.


అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న రైతులు

సమస్యల పరిష్కారవేదిక గ్రీవెన్స్‌డే

సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారానికి 'గ్రీవెన్స్ డే' తోడ్పడుతోందని సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ జి సూర్యసాయి ప్రవీణ్ చంద్ అన్నారు. శుక్రవారం తుళ్లూరులోని సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో రాజధాని రైతులు, రైతు కూలీలు సమస్యలపై అదనపు కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేశారు. సమస్యలలో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా మిగిలిన వాటిని పరిశీలించి పరిష్కరించాలని అదనపు కమిషనర్ సంబందిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రీవెన్స్ డేలో రాజధాని అమరావతిలో భూమి సంబంధిత సమస్యలు 112, ప్రణాళికా విభాగం కు 3 , సోషల్ డెవలప్ మెంట్‌కు 1, భూమి సర్వే కోరుతూ 1 చొప్పున వినతిపత్రాలు అందాయి. గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం విశ్వేశ్వరనాయుడు, కె స్వర్ణమేరి, బి సాయి శ్రీనివాస్ నాయక్, జి భీమారావు, డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : ఎర్రబాలెం లో ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకుని నివసి స్తున్న వారికి ఇళ్లపట్టాలు ఇవ్వాలని సిపిఎం ఎర్రబాలెం శాఖ మహాసభ తీర్మానించింది. ఈ మేరకు ఎర్రబాలెంలో చిలుకోటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సిపిఎం శాఖ మహాసభలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి పాల్గొని మాట్లాడుతూ, రోజురోజుకీ అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న అధిక ధరలను అరికట్టాలని కోరారు. మహాసభలో రాజధాని రైతులకు పెండింగ్ ఉన్న ఈ సంవత్సరం కౌలు కూడా చెల్లించాలని, ఎర్రబాలెంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని తీర్మానాలు చేశారు. అత్తలూరి వీర వెంకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో సిపిఎం నాయకులు అత్తలూరి వీర వెంకయ్య ఎస్ రామరాజు ఎల్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆదేశం అమలు కోసం యానిమేటర్ల ధర్నా

ప్రజాశక్తి - క్రోసూరు

వివోఎల (యానిమేటర్లు) అక్రమ రాజకీయ తొలగింపులపై హైకోర్టు ఆర్డర్‌ను అమలు చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు డిమాండ్ చేశారు. క్రోసూరు మండలంలో వివోఏల తొలగింపుపై హైకోరును ఆశ్రయించగా కోర్టు ఇచ్చిన ఆర్డర్ కాపీలను మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఎపిఎం) కృపావేణికి వివోఏలతో కలిసి శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఎపిఎం మాట్లాడుతూ వివోఏల నియామకం, తొలగింపు గ్రామ సంఘాల నిర్ణయమని, తమకు సంబంధం లేదని అన్నారు. హైకోర్టు ఆర్డర్ కాపీలను తీసుకోవడానికి నిరాకరించారు. దీంతో మండల సమైక్య కార్యాలయం ఎదుట వివోఏలు ధర్నా చేశారు. రవిబాబు మాట్లాడుతూ ఎపిఎం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నియమించే, తొలగించే అధికారం ఎపిఎంకు లేనప్పుడు విధులు మానుకోవాలని ఎందుకు చెబుతున్నారని నిలదీశారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగి వ్యవహరించే అధికారులకు ఎప్పటికైనా ఇబ్బందులు తప్పవన్నారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.





తనిఖీల్లో వెలుగు చూసిన కుళిన, బూజు పట్టిన ఆహార పదార్థాలు

హోటళ్లలో పాడైన పదార్థాలు

ప్రజాశక్తి - మాచర్ల

రాష్ట్రంలో డయేరియా కేసులు వెలుగుచూస్తున్న నేపథ్యంలో ముందుస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పట్టణంలోని ప్రముఖ బేకరీలు, రెస్టారెంట్స్, చికెన్ సెంటర్స్, జ్యూస్ సెంటర్లపై మున్సిపల్ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ గౌతమి, పలువురు సచివాలయ సిబ్బందితో కలిసి పట్టణంలోని ప్రశాంతి రెస్టారెంట్, మై బేకరి, చిల్లీస్, ఇతర బేకరీలు, చికెన్ సెంటర్స్, జ్యూస్ పాయింట్స్ తదితరపై తనిఖీలు చేశారు. ఆయా ప్రాంతాలలో అపరిశుభ్రత, కుళ్లిన, బూజు పట్టిన ఆహార పదార్థాలను గుర్తించారు. వాటిని తిరిగి వినియోగించకుండా వాటిపై సున్నం చల్లించారు. ఆహార విక్రేతలు పరిశుభ్రతను పాటించాలన్నారు. నిల్వ చేసిన మాంసం, ఇతర ఆహార పదర్థాలను వండి ప్రజలకు పెట్టవద్దని హెచ్చరించారు. నిబంధనలు పాటించని పలువురికి జరిమానా విధించారు.



బాణసంచా నిల్వ, విక్రయాల్లో నిబంధనలు పాటించకుంటే చర్యలు : ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : అనుమతులు లేకుండా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవని బాణసంచా విక్రేతలను పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు హెచ్చరించారు. దీపావళి నేపథ్యంలో బాణసంచా విక్రేతలతో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరేతో కలిసి ఎస్పీ శుక్రవారం సమావేశమయ్యారు. టపాసులు అక్రమంగా విక్రయిస్తున్నా, నిల్వ ఉంచినా దగ్గర్లోని పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. జెసి మాట్లాడుతూ ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని చెప్పారు. సూచించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక నిరోధక సామగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా పెట్టుకోవాలని సూచించారు. చిన్న పిల్లలను బాణసంచా దుకాణాల్లో విక్రయాల దగ్గర ఉంచడానికి వీల్లేదని స్పష్టం చేశారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - పెదకూరపాడు : రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తామని తహశీల్దార్ దానియేలు అన్నారు. మండలంలోని తాళ్లూరులో రీసర్వేపై శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ తప్పులుగా ఉన్న వాటిని సరిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తాళ్లూరులో 41 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

పశుగణనను పారదర్శకంగా నిర్వహించండి



నందిగామలో జీవాలకు నట్టల నివారణ ముందు వేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గ్రామాల్లో పశుగణవ పారదర్శకంగా నిర్వహించాలని పల్నాడు జిల్లా పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ రామారావు అన్నారు. మండలంలోని నందిగామ, గుడిపూడి గ్రామాల్లో శుక్రవారం జరిగిన జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీలో అయన పాల్గొన్నారు. రాష్ట్రంలో పశు గణన జరుగుతోందని, అధికారులతో పాటు రైతులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా గణన కార్యక్రమంలో భాగస్వాములు కావాలాని కోరారు. పశు గణన పూర్తయితే సీజనల్ వ్యాధులు ప్రభల కుండా అన్ని రకాల పశువులకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవటం సులభమవుతుందన్నారు. రైతులు పశు పోషకులు వర్షాకాలంలో తమ పశువులను జీవాలను ఇతర రకాల జంతువులను నిశితంగా గమనించాలని, వాటిలో ఆరోగ్య రీత్యా ఏమైనా మార్పులు సంభవిస్తే దగ్గర లోని పశు సంరక్షణ కేంద్రాలలోని డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. పశుగణన వేగ వంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు, పెద్దమక్కెన పశు వైద్యాధికారి శిరీష పాల్గొన్నారు.



విద్యా ప్రదాతకు యుటిఎఫ్ సన్మానం

ప్రజాశక్తి - దాచేపల్లి

స్థానిక నారాయణపురంలోని వికాస్ జూనియర్ కాలేజీ, సరస్వతి డిగ్రీ కాలేజీ నుండి ఎంతోమంది విద్యార్థులకు లాభాపేక్ష లేకుండా విద్యను అందించినందుకు ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారం అవార్డు గ్రహీత వికాస్ కాలేజీ ప్రిన్సిపాల్ అంబటి శ్రీనివాసరావును యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడు శతాబ్దాలుగా నామమాత్రపు ఫీజులతో ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థులకు జీవితాల బంగారు బాటలు వేశారని శ్రీనివాసరావును అభినందించారు. కాలేజీల తరపున అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు పి.రాజారావు, సీనియర్ నాయకులు జి.శాంతారావు, నాయకులు మస్తాన్‌వలీ, సాగర్‌బాబు, రమేష్, పాత్రికేయులు ఎం.రాంబాబు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నూతన బస్సులు



బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నూతన బస్సులు ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఎపిఎస్‌ఆర్‌టిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 8 నూతన సర్వీసులను శుక్రవారం ఉదయం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో ఆయన ప్రారంభించారు. మాచర్ల నుండి బెంగళూరు, చెన్నై లాంటి ప్రధాన నగరాలకు మాచర్ల ఆర్‌టిసి డిపో బస్ సర్వీసులు ఏర్పాటు చేయటం వలన మాచర్ల టౌన్, చుట్టు ప్రక్కల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ సేవలను ప్రయాణికులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ పిచ్చయ్య, మున్సిపల్ చైర్మన్ పి.నరసింహారావు, నాయకులు కె.దుర్గారావు, కె.సైదయ్య, కె.వెంకటేశ్వర్లు, కె.అనిల్‌కుమార్, వై.కేశవరెడ్డి పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు కండి

ప్రజాశక్తి - వెల్దుర్తి

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల్లో ఓటు వేసేందుకు పట్టభద్రులందురు ఓటర్లుగా నమోదు కావాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. గతంలో ఓటేసిన వారు కూడా ఇప్పుడు కొత్తగా నమోదు చేసుకోవాల్సిందేనని చెప్పారు. అర్హులు ఫారమ్-18ని పూర్తిచేసి ఆధార్, ఓటర్ కార్డు జిరాక్స్, గ్రాడ్యుయేషన్ ధ్రువీకరణ పత్రాల జిరాక్స్‌లను జతపర్చి రెవెన్యూ కార్యాలయంలో, మున్సిపాలిటి కార్యాలయంలో అందజేయాలన్నారు. తమ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు కూడ ఇంటింటికి తిరిగి పట్టభద్రుల నుండి వివరాలు సేకరిస్తున్నారని చెప్పారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి

ప్రజాశక్తి - దాచేపల్లి



కబడ్డీ అండర్-14 ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు తమ పాఠశాల విద్యార్థి రత్నకార్తిక్ ఎంపికైనట్లు దాచేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.రవికుమార్ శుక్రవారం తెలిపారు. బాపట్లలో జరిగిన పోటీల్లో పాల్గొన్న రత్న కార్తీక్ ఉత్తమ ప్రతిభ చూపాడన్నారు.

హోంగార్డు, అంగన్వాడి సిబ్బందికి ఉపాధి హామీ కూలి

- సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెలుగులోకి అవినీతి
- రూ.95,792 బిల్లుల రికవరీకి పీడీ ఆదేశం

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని అంగలూరులో హోంగార్డు, అంగన్వాడి సిబ్బంది, గ్రామ వాలంటీర్లకు ఉపాధి హామీ కూలి చెల్లించడంపై పల్నాడు జిల్లా డ్వామా పీడీ ఎం.సిద్ధాలింగమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద 2023-24కు సంబంధించిన 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను శుక్రవారం చేపట్టారు. డీఆర్పీలు గ్రామ పంచాయతీల వారీగా సామాజిక తనిఖీలు గుర్తించిన అంశాలను వెల్లడించారు. అయితే క్షేత్ర సహాయకులు కొంతమంది హాజరు కాకపోవడం పట్ల పీడీ అసంతప్తి వ్యక్తం చేశారు. అన్ని గ్రామ పంచాయతీలలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు వంద రోజులు పని దినాలు కల్పించడంలో క్షేత్ర సహాయకులు నిర్లక్ష్యంగా ఉన్నారని అసహనం వ్యక్తం చేశారు. కొచ్చర్ల, వనికుంట గ్రామాల్లో చనిపోయిన వారికి వేతనాలు చెల్లించారని గుర్తించి ఇలాంటి సంఘటనలు పునారవృతం అయితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సంతకాలు, వేలిముద్రలు లేకుండానే వేతనాలు చెల్లించారని, పనికి వెళ్లని వ్యక్తులకు మస్టర్లు వేసి వేతనాలు చెల్లించారని కొచ్చర్ల గ్రామస్తుడు ఫిర్యాదు చేయడంతో ఏపీడి ద్వారా విచారణ జరిపిస్తామన్నారు. ఉద్యాన తోటలకు సంబంధించి ఆ ప్రాంతాల్లో మొక్కలు తొలగించిన రైతులకు నోటీసులు ఇస్తామన్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ 516 ఉపాధి హామీ పనులకుగాను రూ.8.48 కోట్లు ఖర్చు చేశారన్నారు. అవకతవకలను గుర్తించి రూ.95,792 రికవరీకి రాశామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ ఈ.బూసిరెడ్డి, ఎంపీడీవో కె.ప్రభాకరరావు, ఎస్ఆర్పీ జెఎస్‌రాజు, ఏపీవో ఎం.లక్ష్మణరావు పాల్గొన్నారు.



ఉపాధి హామీ సిబ్బందిని వివరణ అడుగుతున్న పీడీ

28 వేల ఇంకుడు గుంతలే లక్ష్యం

కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించడమే ఉపాధి హామీ పథకం లక్ష్యమని డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి అన్నారు. పల్లె పండుగలో భాగంగా జిల్లాలో రూ.70.84 కోట్లతో 620 పనులు జరుగుతున్నాయన్నారు. ఉపాధికి చేయూతనిస్తూ పల్నాడు జిల్లాలో 700 గోకులం షెడ్లు మంజూరు చేశామన్నారు. ప్రతి మండలానికి 1000 ఇంకుడు గుంతలే లక్ష్యంగా జిల్లాలో 28 వేల ఇంకుడు గుంతలు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వ్యవసాయ బావుల, నీటి కుంటలు పనులకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు.

పరిశ్రమలు నిబంధనలు పాటించాలి : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ప్రమాదకర రసాయనాలు వినియోగించే పరిశ్రమలు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం ఆన్‌సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ అమలుకు అనుగుణంగా పూర్తిస్థాయి ముందస్తు జాగ్రత్తలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌తో కలిసి జిల్లా పరిశ్రమలు, ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం, జిల్లా క్రైసిస్‌గ్రూప్ (డీసీజీ) సమావేశం నిర్వహించారు. డీఐఈపీసీ సమావేశం ఎజెండా అంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుకు సింగిల్ విండో ద్వారా అందించిన అన్ని దరఖాస్తులకు నిర్దేశిత గడువులోగా అనుమతులు మంజూరు చేసేలా పరిశ్రమల శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పీఎంఈజీపి 2024-25 ద్వారా రుణాలు మంజూరు చేసిన ఎంఎస్‌ఎంఈలు గ్రౌండ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తెనాలిలో ఏర్పాటుచేసే దాల్‌మిల్ క్లస్టర్ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో వివిధ పరిశ్రమల రాయితీల తొమ్మిది క్లైయిమ్స్‌కు సంబంధించి రూ.93,08,261 మంజూరుచేస్తూ సమావేశంలో కలెక్టర్ ఆమోదించారు. జిల్లా క్రైసిస్ గ్రూప్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదకర రసాయనాలు వినియోగించే పరిశ్రమలు ఆన్‌సైట్ ఎమర్జెన్సీ ప్లాన్‌తోపాటు వాయువుల లీకులను గుర్తించే సెన్సార్ సిస్టం, అంతర్గత భద్రతా కమిటీల ఏర్పాటు, ప్రమాద సమయంలో నష్టాలు నివారించే విధంగా స్పందించేలా సిబ్బందికి శిక్షణ పూర్తిస్థాయిలో అందించాలన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

జిల్లాస్థాయి జాయింట్ కమిటీ తనిఖీలలో గుర్తించిన అంశాలపై అవసరమైన చర్యలు పరిశ్రమల యాజమాన్యాలు తక్షణమే తీసుకోవాలని, నిర్దేశిత సమయంలో చర్యలు తీసుకోని పరిశ్రమలకు నోటీసులు జారీ చేయాలన్నారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ పరిశ్రమలలో అకస్మాత్తుగా ప్రమాదాలు సంభవిస్తే వాటిని నివారించేందుకు గోల్డెన్ పీరియడ్ ఐదు నుంచి పది నిమిషాల్లోనే స్పందించి చర్యలు తీసుకునేలా ప్రత్యేక యంత్రాంగాన్ని జిల్లా ఎమర్జెన్సీ ప్లానులో రూపొందించాలన్నారు. సమావేశంలో జిల్లా విపత్తు నిర్వహణ శాఖ ప్రాజెక్ట్ మేనేజర్ లక్ష్మీకుమారి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివకుమార్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ.జయలక్ష్మి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె.మంగాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరణలో సబ్ కలెక్టర్, అధికారులు

పశుగణనకు సహకరించాలి

పోస్టర్ ఆవిష్కరణలో సబ్‌కలెక్టర్ సంజనా సింహ

ప్రజాశక్తి - తెనాలి

జాతీయ పశుసంవర్ధక శాఖ మార్గదర్శకాల మేరకు 21వ అఖిలభారత పశు గణన సందర్భంగా వివరాలుతో కూడిన గోడ పత్రికను సబ్ కలెక్టర్ వి.సంజనాసింహ ఆవిష్కరించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పశుసంపద వివరాల సేకరణకు పశు పోషకులు సహకరించాలన్నారు. పశుసంవర్ధక శాఖ పెదరా వూరు ఉప సంచాలకులు డాక్టర్ వై .పద్మావతి మాట్లాడుతూ పశుగణన వచ్చేఏడాది ఫిబ్రవరి నెలాఖరు వరకు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ బి నాగిరెడ్డి, డాక్టర్ సిహెచ్ రమేష్, బొంతా నారాయణ పాల్గొన్నారు.



ఉత్పత్తులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్

మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి :స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ఎదుట మెప్మా అర్బన్ మార్కెట్ శుక్రవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు నిర్వహించే అర్బన్ మార్కెట్‌లో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన పచ్చళ్ళు, తిను బండారాలు, వివిధ రకాల అల్లికలు, అలాగే స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకున్న షాపులలోని ఫ్యాన్సీ వస్తువులు, చీరలు, డ్రెస్సులు ప్రదర్శనగా ఉంచారు. ప్రదర్శనను మునిసిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బి శేషన్న పరిశీలించారు. పొదుపు సంఘాల మహిళలతో మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చండి దేవసేన, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ విజయకుమారి, మెప్మా సిఒ లు పాల్గొన్నారు.

ఉచితంగా మందులు పంపిణీ

ప్రజాశక్తి - చేబ్రోలు : అయ్యప్ప మాల ధారణ చేసిన స్వాములకు వారి ఆరోగ్య క్షేమము కొరకు తమ వంతు సహకారంగా ప్రాథమిక చికిత్స అందించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని ఆర్‌ఎంపి వైద్యులు ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ 41 రోజులపాటు దీక్షలో వున్న స్వాములకు అవసరమైన ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించటం బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ఈ ఉచిత ప్రాథమిక చికిత్స మరియు మందుల పంపిణీ కార్యక్రమం చేబ్రోలు మెయిన్ రోడ్డు పాత ఎస్ బి ఐ ప్రక్కన హనీష్ మెడికల్ అండ్ క్లినిక్ లో అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు. అవసరమైన వారు ఉపయోగించుకోవాలని కోరారు.



కెఎల్‌యులో రక్తదానంలో విద్యార్థులు

రక్తదానంతో ప్రాణ రక్షణ

కెఎల్‌యు రక్తదాన శిబిరంలో వక్తలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ప్రతి సంవత్సరం, రక్తదానం శిబిరాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో రక్తదానం పట్ల ఉన్నతమైన అవగాహన పెరుగుతోందని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్‌ఎస్.ప్రసాద్ అన్నారు. శుక్రవారం వర్శిటీలోని శాక్ హాలులో అమెరికన్ క్యాన్సర్ కేర్ బ్లడ్ బ్యాంక్, కెఎల్ యు యూత్ రెడ్ క్రాస్ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఆయన విద్యార్థులకు రక్తదానం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఒక్కసారైన మనం రక్తం ఇచ్చి, ఎందరో ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు. ప్రాణాలను రక్షించడంలో, ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో రక్తం ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. రక్తదాన శిబిరంలో సుమారు 200 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ఆయన తెలిపారు. రక్తదానం చేసే వ్యక్తులు, తమ ఆరోగ్య పరిస్థితిని గమనించి, నిబంధనలను పాటిస్తూ, తరచుగా రక్తదానం చేయవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరు కనీసం సంవత్సరంలో కనీసం ఒకసారి రక్తదానం చేయవచ్చునని అన్నారు. అంతేకాకుండా, రక్తదానం పై అవగాహన పెంపొందించేందుకు కెఎల్ యూత్ రెడ్ క్రాస్ విద్యార్థులతో కలిసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, డాక్టర్ ఎవిఎస్ .ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, గుంటూరు జిల్లా బ్లడ్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్.కెజానీ రసూల్, మురళీమోహన్, డాక్టర్ సుప్రియ, డాక్టర్ సుభాకర్ రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్య సిబ్బందిని, రక్త దాతలను అభినందించారు.

ఎపిఎస్‌పి బెటాలియన్‌లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్‌లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీఎస్పీ ఏడిజి సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ రక్తదానం ఎందుకు చేయాలి, రక్తం దానం ఆవశ్యకత తెలియచేశారు. అనంతరం సిహెచ్ శ్రీకాంత్ తో పాటు 100 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఏపీఎస్పీ బెటాలియన్స్ డిఐజి బి రాజకుమారి , బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ డి ఆశీర్వాదం , బెటాలియన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



పైలెట్ ప్రాజెక్టుగా తెనాలి : కమిషనర్

ప్రజాశక్తి - తెనాలి

ఎంఎస్‌ఎంఇల పనితీరు మెరుగుపరి చేందుకు, వాటిని వేగంగా అభివృద్ధి చేసేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి శేషన్న శుక్రవారం తెలిపారు. ప్రపంచ బ్యాంకు సహకారంతో కేంద్ర ప్రభుత్వం ర్యాంప్ అనే కార్యక్రమం చేపట్టిందని ఆ కార్యక్రమంలో భాగంగానే సర్వే జరుగుతుందన్నారు. తయారీ, సేవ, వాణిజ్య రంగంలో ఎంఎస్‌ఎంఈలను 'ఎపిఎంఎస్‌ఎంఈ ఒన్' అనే పోర్టల్ కు అనుసంధానం చేస్తారన్నారు. ఈ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా తెనాలి పురపాలక సంఘంలో ప్రారంభించినట్లు చెప్పారు. పట్టణంలోని అన్ని ఎంఎస్‌ఎంఇ అసోసియేషన్లు, ఇతర పరిశ్రమల అసోసియేషన్లు, వర్తక వాణిజ్య సంఘాలు స్పందించి, పురపాలక సంఘం నుంచి వచ్చే సర్వే టీంకు సహకరించాలని కమిషనర్ కోరారు.



భోజనం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న రమేష్ బాబు, పందేటి సాంబశివరావు

యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి దేవస్థానం సెంటర్లో ఏపీఎస్పీ పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులు తాటి కృష్ణారావు నాయుడు కుమారుడు తాటి శివ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, భగీరథ ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబ శివరావు, ఏపీఎస్పీ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్లు హాజరై భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్లు వీకే గోవర్ధనరావు, గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, వై గోవిందయ్య, డీవీ సుబ్బారావు, సీహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపిపి జబీన్ తదితరులు

రూ.5 లక్షలతో చిలువూరులో డ్రెయినేజీ కాల్వ

ప్రజాశక్తి - దుగ్గిరాల: ఎంతోకాలంగా ప్రజలు ఇబ్బంది పడుతున్న డ్రైనేజీ వ్యవస్థ ఒక కొలిక్కికి వచ్చింది. శుక్రవారం చిలువూరు గ్రామంలోని ముస్లిం కాలనీలో ఐదు లక్షల రూపాయలతో నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువకు భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపీపీ షేక్ జబీన్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ సమస్య లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలువూరు మాణిక్యం ఎంపీటీసీ చిలువూరు మరియా రోజమ్మ కార్యదర్శి ఎం శరత్ తెలుగుదేశం పార్టీ నాయకులు తోటకూర సీతారామయ్య షేక్ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మమూరు కెనాల్‌లో రైతు గల్లంతు

ప్రజాశక్తి - తెనాలి : కొమ్మమూరు కెనాల్‌లో ప్రమాదవశాత్తూ రైతు గల్లంతయ్యాడు. స్థానికులు వెల్లడించిన వివరాల ప్రకారం రూరల్ గ్రామం కొలకలూరుకు చెందిన రైతు గమిడి ఏడుకొండలు (58) శుక్రవారం సైకిల్‌పై ఎరువుల బస్తాలను తీసుకుని పొలం వెళుతున్నాడు. గ్రామంలోని పశువైద్య శాల సమీ పంలో ఉన్న కాలిబాట వంతెన దాటుతుండగా ఎరువులు బస్తాలు జారి కాలువలో పడ్డాయి. కాలువ ఉధృతంగా ప్రవ హిస్తుండటంతో వాటిని వదిలేయాల్సిందిగా అతనికి స్థానికులు సూచించారు. అయితే కొంత దూరం కాలువలో కొట్టుకెళ్లిన బస్తాలలో ఒకటి కాలువ అంచుకు చేరటంతో ఏడు కొండలు ఆ బస్తా లాగే ప్రయత్నంలో కాలువలో పడి, నీటి ఒరవడికి కొట్టుకు పోయారు. సమా చారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, పోలీసులు గాలి స్తున్నారు. పొద్దుపోయేంతవరకు ఏడుకొండల ఆచూకీ లభ్యం కాలేదు. ఘటనా స్థలాన్ని రూరల్ పోలీసులు, రెవెన్యూ అధికారులు పరిశీలింలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పోలీస్ అమరవీరులకు నివాళి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని నెహ్రూ బొమ్మసెంటర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడేపల్లి ఎస్ హెచ్ ఓ కళ్యాణ్ రాజు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల పట్ల, ఉపాధ్యాయుల పట్ల, సమాజం ఎడల గౌరవంగా మెలగాలని సూచించారు. ఉత్తమ పౌరులుగా ఎదిగి జీవితంలో స్థిరపడాలని కోరారు. డురలవాట్లకు దూరంగా ఉండాలని దూరంగా సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాత రెడ్డి మాట్లాడుతూ పోలీసులు నిర్విరామంగా పనిచేయటం వల్లే శాంతి భద్రతలు అదుపులో ఉంటున్నాయని చెప్పారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సైలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రెస్ క్లబ్‌లో పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు

3న వక్ఫ్ పరిరక్షణ మహాసభ

ప్రజాశక్తి - మంగళగిరి

వక్ఫ్ పరిరక్షణ మహాసభను జయప్రదం చేయాలని వక్ఫ్ పరిరక్షణ మహాసభ కన్వీనర్ సయ్యద్ లుఖ్మాన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టం 2013లో సవరణలు చేయడానికి నిర్ణయించుకుందని దాని ఫలితంగా అనేక మార్పులు చేర్పులు ముందుకు వచ్చాయన్నారు. వక్ఫ్ బోర్డు సీఈఓ ముస్లింలు అయి ఉండాలనే షరతు ఉందని దీన్ని రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ముస్లిమేతర అధికారిని సీఈఓ గా నియమించుకునే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ పరిరక్షణ మన బాధ్యత అని వారు అన్నారు. వక్ఫ్ పరిరక్షణ మహాసభను నవంబర్ మూడో తేదీన ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు విజయవాడలోని కుమ్మరపాలెం ఈద్గా మైదానంలో జమాఅతె ఇస్లామీ హింద్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వక్ఫ్ పరిరక్షణ (తహఫ్ఫుజ్ ఎ అవ్కాఫ్) పేరుతో జరగుతుందని తెలిపారు. మహాసభను విజయవంతంలో మీ వంతు పాత్ర పోషించాలని యావత్ ముస్లిం సమాజానికి మా అభ్యర్థన అని వారు అన్నారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీమ్, మంగళగిరి వక్ఫ్ పరిరక్షణ మహాసభ కన్వీనర్ ముహమ్మద్ యూసుఫ్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు అబ్దుర్రషీద్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి దూరవిద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్యా కేంద్రం నిర్వహిస్తున్న పీజీ, యూజీ పరీక్షలు ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి. రామచంద్రన్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ డిగ్రీ కోర్సులకు 44 వేల మంది, పీజీ, డిప్లమా కోర్సులకు 15,300 మంది మొత్తం 59,300 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారని వివరించారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా అన్ని పరీక్షా కేంద్రాలకు పరిశీలకులను, ప్రత్యేక స్క్వాడ్ బందాలను, రీజనల్ కోఆర్డినేటర్లను నియమించినట్లు రామచంద్రన్ తెలిపారు. ఈ పరీక్షల కోసం 114 పరీక్ష కేంద్రాలను ఎంపిక చేసినట్లు వివరించారు.

భాష్యం బ్లూమ్స్‌లో ఘనంగా స్పోర్ట్స్ మీట్

ప్రజాశక్తి-గుంటూరు



క్రీడల్లో పాల్గొంటున్న చిన్నారులు

ప్రతి విద్యార్థి దేశ సమగ్రతను కాపాడే విధంగా తయారు కావాలని, విద్యార్థుల్ని ఆ దిశగా తీర్చిదిద్దు తున్న భాష్యం బ్లూమ్స్ కృషి అభినందనీయం అని ఎండిఎం ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ దీపక్ కుమార్ శర్మ అన్నారు. శుక్రవారం రింగురోడ్డులోని భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్‌లో రెండ్రోజులపాటు నిర్వహించనున్న స్పోర్ట్స్‌మీట్‌లో తొలిరోజు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దీపక్‌కుమార్ శర్మ మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతోపాటు మానసిక వికాసానికి దోహదపడతాయని అన్నారు. ఒత్తిడిని అధిగమించి, చదువులో చురుకుదనాన్ని పెంచేందుకు సహకరిస్తాయన్నారు. తొలుత దీపక్‌కుమార్ శర్మ స్పోర్ట్స్‌మీట్, భాష్యం బ్లూమ్స్ జెండాలను ఆవిష్కరించి క్రీడా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిఎంహెచ్‌ఒ ఆఫీసు డిఎన్ఒ డాక్టర్ లక్ష్మానాయక్ మాట్లడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌కు, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. దీనిని తల్లిదండ్రులు గుర్తెరిగి పిల్లలు సరైన మార్గంలో నడుచుకునే విధంగా జాగ్రత్త వహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల క్రీడా పోటీలు ఆద్యంతం వీక్షకులను అలరించాయి. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో భాష్యం బ్లూమ్స్ ప్రైమరీ సెకండరీ క్యాంపస్ ప్రిన్సిపాల్ కవిత, గిరిజారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. భాష్యం బ్లూమ్స్ జెడ్ఈఒ వరలక్ష్మి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

పలువురు జడ్జీలకు ప్రమోషన్లు, బదిలీలు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

పలువురు సీనియర్ సివిల్ జడ్జీలకు పదోన్నతి కల్పించి, ఇతర ప్రాంతాల్లో జిల్లా జడ్జిలుగా నియమిస్తూ రాష్ట్ర హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు జిల్లాకు సంబందించి మంగళగిరిలో సీనియర్ సివిల్ జడ్జి వై.నాగరాజ పదోన్నతిపై గుంటూరు రెండవ అదనపు జిల్లాజడ్జిగా నియమితులయ్యారు. అక్కడ పనిచేస్తున్న వి.ఏ.ఎల్ సత్యవతిని గుంటూరులోనే ఖాళీగా ఉన్న ఒకటవ అదనపు జిల్లాకోర్టుకు బదిలీ చేశారు. సత్తెనపల్లిలో సీనియర్ సివిల్‌జడ్జిగా పనిచేస్తున్న సిహెచ్.వెంకట నాగశ్రీనివాసరావును పదోన్నతిపై గుంటూరులో ఖాళీగా ఉన్న మూడవ అదనపు జిల్లా కోర్టుకు అదనపు జిల్లా జడ్జిగా నియమించారు. గుంటూరులో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న ఏ.అనితను గుంటూరులోనే ఖాళీగా ఉన్న పోక్సో కోర్టులో అదనపు జిల్లా జడ్జిగా నియమించారు నందికొట్కూరులో సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న ఎం. ఇందిరా ప్రియదర్శినిని పదోన్నతిపై తెనాలిలో ఖాళీగా ఉన్న ఫోక్సో కోర్టుకు అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే రామాంజనేయులు

జిఎంసి అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రాంతంలో చేపట్టిన అభివద్ధి పనులు వేగంగా జరగాలని, ప్రతి పని నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు అన్నారు. శుక్రవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గానికి సంబందించిన 8 వార్డులు గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నాయని, వాటిలో ప్రజలకు తక్షణం మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వార్డుల వారీగా చేపట్టిన అభివద్ధి పనుల్లో జాప్యం ఉందని, ప్రతి పని నిర్దేశిత గడువు మేరకు పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గోరంట్ల కొండ మీద రిజర్వాయర్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. శివారు ప్రాంతాల్లో వీధిదీపాలను అధిక ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకోవాలన్నారు. వార్డుల వారీగా ప్రతి 15 రోజులకు ఒకసారి మెగా శానిటేషన్ డ్రైవ్ చేపట్టి సమగ్ర పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా యాంటీ లార్వా యాక్టివిటి చేపట్టాలన్నారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడుతూ రెవెన్యూ వసూళ్ళలో నిర్లక్ష్యం వద్దని, పాత బకాయిలు ఎందుకు పెండింగ్‌లో ఉంటున్నాయని ప్రశ్నించారు. బకాయిల వసూళ్లతో పాటు లే అవుట్ ల వారీగా వివరాలు తీసుకొని ఖాళీ ప్లాట్ లకు ఖాళీ స్థల పన్ను విధించడం ద్వారా జిఎంసికి ఆదాయం వస్తుందని తెలిపారు. నగర పరిధిలో అనధికార వెంచర్లు పెరుగుతున్నాయని, పట్టణ ప్రణాళిక అధికారులు వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనధికార వెంచర్లలో ప్లాట్‌లు కొని సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి వెంచర్ జిఎంసి నుండి అనుమతి తీసుకునేలా అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయిలో వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను అంతర్గతంగా బదిలీలు చేపట్టాలన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు ఎన్.బాలాజీ, వై.పద్మావతి, డి.లక్ష్మీదుర్గ, అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



ఉప్పొంగిన యువజనోత్సాహం



ప్రజాశక్తి - ఎఎన్‌యు

యువత విద్యలో మాత్రమే కాదు కళా రంగంలోనూ తమకు ప్రావీణ్యం ఉందని నిరూపించేందుకు ఆశ్చర్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా నిలిచింది. యువ దినోత్సవంలో భాగంగా రెండవ రోజు ఉత్సాహంగా ఉల్లాసంగా విద్యార్థుల ప్రదర్శనలు సాగాయి. అబ్బురు పరిచే డ్యాన్సులతో, విన్యాసాలతో మరోసారి విద్యార్థులు కళాకారులుగా మారారు. స్కిట్, మైమ్ ప్రదర్శనలు విద్యార్థులు ఎంతో కష్టపడి చేశారు. విచిత్ర వేషధారణలతో, ఆకట్టుకునే విన్యాసాలతో గత కాలాన్ని గుర్తుచేసే సాంప్రదాయ పద్ధతిలో స్కిట్ లు చేశారు. మ్యూజిక్ విభాగంలో క్లాసికల్, వోకల్ సోలో (హిందుస్తానీ, కర్ణాటక), లైట్ ఒకల్ సోలో, గ్రూప్ సాంగ్స్, డిబేట్, క్విజ్ పోటీలు, ఫైనాన్స్ విభాగంలో కొల్లేజ్, క్లే మోడలింగ్, ఇన్స్టాలేషన్, మెహందీ పోటీలలో మంచి ప్రదర్శనలు చేశారు. యువజన ఉత్సవాల నిర్వహణను కోఆర్డినేటర్ ఆచార్య ఎస్. మురళి మోహన్, అడిషనల్ కోఆర్డినేటర్ ఆచార్య పి జాన్సన్ పర్యవేక్షించారు.

నేటితో ముగింపు

మూడు రోజుల యువజన ఉత్సవాలు శనివారంతో ముగుస్తాయని కోఆర్డినేటర్ ఆచారి ఏసు మురళి మోహన్ తెలిపారు. చివరి రోజు ఫోక్ ట్రైబల్ డాన్స్, స్కిట్స్ ఎలక్యూషన్ రంగోలి కార్ట బోనింగ్, స్పాట్ ఫోటోగ్రఫీ వంటి పోటీలను నిర్వహించనున్నారు. విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక అతిధులుగా బిగ్ బాస్ ఫేమ్, హీరో సయ్యద్ సోహెల్ ర్యాన్, శ్రీ సత్యలు పాల్గొంటారని మురళీ మోహన్ తెలిపారు.

